# TELUGU ANDHRA PRADESH- (007)
# SAMPLE QUESTION PAPER
## CLASS – X (2025-26)

---

Please check that this question paper contains all printed pages.

Please check that this question paper contains 17 questions. Please write down the serial number of the question in the

answer-book before attempting it.

15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

సమయం : 3 గంటలు

తెలుగుఅనుమతించబడిన సమయం: 3 గంటలు

మొత్తం మార్కులు : 80
గరిష్ఠ మార్కులు: 80
ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన పుటలు ఉన్నాయో లేదో చూడండి.

విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన ప్రశ్నా పత్రం కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో రాయాలి.

17 ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.

సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నా పత్రంలోని వరుస సంఖ్యను రాయండి.

ఈ ప్రశ్నా పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నా పత్రం ఉదయం

10.15 ని. కు యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నా పత్రాన్ని చదవాలి. ఆ సమయంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

దయచేసి ఈ ప్రశ్నపత్రంలో అన్ని ప్రింటెడ్ పేజీలు ఉన్నాయని తనిఖీ చేయండి.

1. This Question paper contains 4 sections. A, B, C and D. All Questions are compulsory and to be written in answer sheet only. (Must write answers to the questions of all sections).

2. Section A has 1 Question with internal choice. Attempt

any one (1) Question. - 10 Marks 3 Section B has 2 Questions with internal choice. Attempt

all (2) Questions. - 13 marks 4.Section C has 7 Questions with internal choice. Attempt all 7 Questions. -;20 marks.

5. Section D has 7 Questions with internal choice. Attempt all 7 Questions. - 37 marks

6. Read the instruction given in the main question before writing the answer.

**సూచనలు**:

1. ఈ ప్రశ్నా పత్రం ఎ, బి, సి మరియు డి అనే 4 విభాగాలను కలిగి ఉంది. అన్ని విభాగాల ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
2. 'ఏ' విభాగం అంతర్గత ఎంపికతో ఒక ప్రశ్నను కలిగి ఉంటుంది. దానికి సమాధానం రాయాలి.
(10 మార్కులు)
3. 'బి' విభాగం అంతర్గత ఎంపికతో రెండు ప్రశ్నలను కలిగి ఉంటుంది. రెండూ ప్రశ్నలకూ సమాధానం రాయాలి.
13 మార్కులు)
4. 'సి' విభాగంలో అంతర్గత ఎంపికతో ఏడు ప్రశ్నలు ఉంటాయి. ఏడు ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
(20 మార్కులు)
5. 'డి' విభాగంలో అంతర్గత ఎంపికతో ఏడు ప్రశ్నలు ఉంటాయి.ఏడు ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
(37 మార్కులు)
6. సమాధానం రాసే ముందు ప్రధాన ప్రశ్నలో ఇచ్చిన సూచనలను తప్పనిసరిగా చదవండి.

## విభాగం – ఎ ( SECTION- A)

**1.ఈ క్రింది గద్యాంశాలను చదివి, ఒక దానికి క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించి రాయండి.**

**5X2 = 10M**

చాగంటి వారిది వేద జ్ఞానం. వృత్తి రీత్యా ఉద్యోగం చేస్తూ, వీలు దొరికే సమయంలో పలు దేవాలయాలు ఊర్లలో నిర్వాహకుల కోరిక మేరకు ప్రవచనాలు చేస్తుంటారు. వీరికి వేదమే ప్రమాణం. వేదాలలో, పురాణాలలో, ఉపనిషత్తులలో ఉన్న విషయాన్ని క్లుప్తంగా స్పష్టంగా ఉపమానోపమేయాలతో చెప్పడం గురువుగారి ప్రత్యేకత. ఆయన సొంత మాటలు కానీ, సొంత భావాలు కానీ ప్రజల మీద రుద్దరు. శాస్త్రంలో ఉన్నది ఉన్నట్టుగా కళ్ళకు కట్టినట్లు చెప్పడం, మృదుస్వరం, మృదుసంభాషణ ఆయన గొప్పతనం.

గరికిపాటి వారిది మరొక భావం. వేదాలను, ఉపనిషత్తులను ఇప్పటి నాగరికతకు, పద్ధతులకు అన్వయించి చెప్పడం గరికిపాటి వారి లక్షణం. స్వతహాగా ఉపాధ్యాయులు, సహస్ర అవధానం చేసిన దిట్ట, అలవోకగా పద్యాలు చెప్పగల ప్రావీణ్యత, ప్రతి వాక్యం లో హాస్యం జోడించడం, అవసరం అయినపుడు ఘాటుగా కూడా చెప్పగలగడం గరికిపాటి వారి సిద్ధాంతం. "మతం కంటే విజ్ఞానమే గొప్పది" అనే ఒక్క వాక్యంతో ఆయన ఆలోచన ఏంటో చెప్పవచ్చు. ఇద్దరు తెలుగు రాష్ట్రాలకు రెండు కళ్ళు వంటి వారు. వారి ఇద్దరి మధ్య బేధం వెతకడం కన్నా వారి సారాంశం ఒకటే అని గ్రహించడం మంచిది. శివుడు జ్ఞాన యోగి. విష్ణువు భోగ యోగి . కానీ వారు ఇద్దరు కాదు ఒక్కరే అనేటట్లు గరికపాటి వారికి, చాగంటి వారికి అభేదం లేదు. ఇద్దరు శివకేశవుల వంటి వారు.

**ప్రశ్నలు**

i) మతం కంటే విజ్ఞానం గొప్పది అని అన్నది ఎవరు?

(ఎ) చాగంటి (బి) ఒరుగంటి (సి) గరికిపాటి (డి) బోయపాటి

ii) పై పేరాలో సహస్రావధాని ఎవరు?

(ఎ) పరవస్తు చిన్నయ సూరి (బి) గరిక పాటి (సి) విష్ణుశర్మ (డి) చాగంటి

iii) విష్ణు మహేశ్వరుల వంటి వారు ఎవరు?

(ఎ) చాగంటి (బి) ఒరుగంటి (సి) గరికిపాటి (డి) ఎ మరియు సి

iv).పురాణాలలోని విషయాలను చక్కని పోలికలతో చెప్ప గలిగే వారు ఎవరు?

(ఎ) చాగంటి (బి) ఒరుగంటి (సి) గరికిపాటి (డి) బోయపాటి

v).వేదాలను ఇప్పటి నాగరికతకు అన్వయించి చెప్పగలిగే వారు ఎవరు?

(ఎ) చాగంటి (బి) ఒరుగంటి (సి) గరికిపాటి (డి) బోయపాటి

(లేదా) OR

జనరల్ మెక్లిలాన్ను పిలిపించి మందలించాడు. చురుగ్గా విజృంభించి శత్రు సేనలను తరిమికొట్టాలని, ఎంతమంది సైనికులు కావాలన్నా పంపుతానని, నిధులకు కొరత లేదని చెప్పి కొత్త వ్యూహాన్ని తెలియజేశాడు. రెచ్చిపోయిన మెక్లిలాన్ నాయకత్వంలోని సేనలు శత్రువులతో తలపడి వారిని వర్జీనియా వరకు తరిమి కొట్టాయి. ఈ వార్త లింకన్కు కొంత ఊరట కలుగజేసింది. "ఇది పూర్తి విజయం కాదు. అయినా, మీ సేవలను అభినందిస్తున్నాను. శత్రు సేనలను ఇంకా తరిమి కొట్టండి" అని అధ్యక్ష భవనం నుండి ఉత్తర్వులు జారీ చేశాడు.

ఈ సరికొత్త విజయంతో లింకన్ తన పాత ఆర్డినెన్సును మళ్ళీ బయటకు తీశాడు. సెప్టెంబర్ 22వ తేదీన మంత్రివర్గ సమావేశం ఏర్పాటుచేసి ఆర్డినెన్సు తుది స్వరూపాన్ని
వినిపించాడు. జనవరి 1వ తేదీకి యూనియన్కు లొంగని దక్షిణాది రాష్ట్రాలలో వర్ణవివక్ష, బానిస వృత్తి రద్దవుతుందని, బానిసలుగా ఉన్న వారంతా బంధ విముక్తులౌతారని ఆ ఆర్డినెన్సు సారాంశం.
మంత్రివర్గం ఆమోదంతో మరుసటి రోజున ఈ వివరాలను పత్రికలకు విడుదల చేశారు. ఉత్తరాది రాష్ట్రాలలోని బానిస వ్యతిరేకులు, నీగ్రోలు ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. లింకనన్ను
అప్పటివరకు వ్యతిరేకిస్తూ వస్తున్న ఫ్రెడ్రిక్ డగ్లస్ అనే నీగ్రో నాయకుడు ఈ ఉత్తరువుల పట్ల హర్షామోదాలు తెలుపుతూ లేఖ వ్రాశాడు. నల్లజాతి వారందరూ ఇకమీదట లింకనక్కు పూర్తి అండదండలు అందజేస్తారని, మీ నాయకత్వాన్ని

బలపరుస్తారని హామీనిస్తున్నాను అని ప్రకటించాడు. అప్పటి నుండి వారిద్దరూ మంచి మిత్రులయ్యారు.

**ప్రశ్నలు**

i) శత్రువులను ఎక్కడి వరకు తరిమి వేశారు ?

ఎ) వర్జీనియా వరకు బి) ఉత్తరాది రాష్ట్రాల వరకు

సి) అధ్యక్ష భవనం వరకు డి) దక్షిణాది రాష్ట్రాల వరకు

ii) శత్రువులు తరిమి వేయబడ్డారని తెలిసి ఊరట పొందింది ఎవరు ?

ఎ) మెక్లిలాన్ బి) ఫ్రెడరిక్ డగ్లస్ సి) లింకన్ డి ) బానిసలు

iii) మంత్రివర్గ సమావేశం ఎప్పుడు జరిగింది ?

ఎ) జనవరి 1 బి) సెప్టెంబర్ 1 సి) జనవరి 22 డి) సెప్టెంబర్ 22

iv) యూనియన్కి లొంగని రాష్ట్రాలు ఏవి ?

ఎ) శత్రుసేనలు బి)దక్షిణాది రాష్ట్రాలు సి) నీగ్రోలు డి) ఉత్తరాది రాష్ట్రాలు

v) లింకన్కు లేఖ రాసిన నీగ్రో నాయకుడు ఎవరు ?

ఎ) మెక్లిలాన్ బి) సైనిక నాయకుడు సి) ఫ్రెడరిక్ డగ్లస్ డి) ఉత్తరాది నాయకుడు

## విభాగం– బి (SECTION - B)

**2. క్రింది లేఖను రాయండి.**

**5M**

విజయవాడ లోని అక్షర పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న నవ్య వరదలు వలన కలిగే నష్టాలను గురించి వివరిస్తూ విశాఖ పట్టణం లోని సరస్వతీ బాలికల పాఠశాలలో చదువుతున్న తన మిత్రురాలు దీప్యకు రాసినట్లుగా లేఖ రాయండి.

(లేదా) OR

తూర్పు గోదావరి జిల్లా తాడికొండ మండలం తాళ్ళ రేవుకు చెందిన రామయ్య విద్యుత్ కోతను గురించి, దాని వలన కలిగే ఇబ్బందులను గురించి విద్యుత్ శాఖ ఇంజనీర్ గార్కి వ్రాస్తున్నట్లు లేఖ రాయండి

**3 .ఈ క్రింది వానిలో ఏదైనా ఒక అంశమును గురించి 200 పదాలకు మించకుండా వ్యాసం వ్రాయండి.**

**1X8=8M**

i) ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

ii) హరిత విప్లవం

iii) జాతీయ సమైక్యత

iv) విద్యార్థులు – రాజకీయాలు

## విభాగం– సి ( SECTION –C )

**4. సంధులకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి వ్రాయండి**

**4X1=4M**

i) 'సంపన్నురాలు ' అనే పదం ఈ క్రింది సూత్రానికి చెందినది?

(ఎ) "కర్మదారయమున ము వర్ణమునకు పుంపులగు "

(బి) కర్మ ధారయమునందు తత్సమాలకు ఆలు శబ్దం పరమైనపుడు అత్వానికి ఉత్వమూ, రుగాగమంబగు"

(సి) "పడ్వాదులు పరమగునపుడు ము వర్ణమునకు లోప పూర్ణ బిందువులు విభాషనగు"

(డి) "ప్రథమ మీది పరుషాలకు గసడద వలు బహుళంబుగానగు"

ii) "అతడు చక్రపాణి "అనే పదంలో సాంస్కృతిక పదం ఏది ?

(ఎ) అతడు (బి) చక్రపాణి (సి) చక్రం (డి) పైవన్నీ

iii) పుంప్వాదేశ సంధికి ఉదాహరణను గుర్తించండి ?

(ఎ) విరసపు వచనము (బి) పేదరాలు (సి) సరసపు టలుక (డి) భయపెట్టు

iv) ఆ, ఈ, ఏ లను ఏమంటారు ?

(ఎ) పద్యాదులు (బి) పేదాదులు (సి) పేర్వాదులు (డి) త్రికాలు

v) ద్విరుక్త టకార సంధికి ఉదాహరణను గుర్తించండి?

(ఎ) బట్ట బయలు (బి ) నట్ట నడుమ (సి) కట్టనుగు (డి) పైవన్నీ

**5. ఛందస్సుకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించి రాయండి.**

**4X1=4M**

**" నిరయంబైన నిబంధమైన ధరణీ నిర్మూలనంబైన దు "**

i) పై పద్య పాదంలోని మూడక్షరాల గణాలు ఏవి ?

(ఎ) న జ భ జ జ జ ర (బి) మ స జ స త త

(సి) స భ ర న మ య (డి) భ ర న భ భ ర

ii) పై పద్య పాదంలో ఎన్ని అక్షరాలు కలవు?

(ఎ) 21 (బి) 20 (సి) 19 (డి) 18

Iii) పై పద్య పాదంలో యతి స్థానం ఎన్నవ అక్షరం?

(ఎ) 10 (బి) 11 (సి) 13 (డి) 14

iv) మొదటి గురువు గల గణము ఏమిటి ?

(ఎ) స గణం (బి) మ గణం (సి) భ గణం (డి) ర

v) వృత్త పద్యాలలో చివరి అక్షరం ఏమై ఉండాలి?

(ఎ) లఘువు (బి) గురువు

(సి) కొన్ని సార్లు గురువు , కొన్ని సార్లు లఘువు (డి) ఏదీ కాదు

**6. ఈ క్రింది వాటిని చదివి రెండు ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి రాయండి. 2X1=2M**

i) సమాసంలో మొదటి పదం సంఖ్యా వాచక మైతే అది ఏ సమాసం ?

(ఎ) ద్విగు సమాసం (బి) ద్వంద్వ సమాసం

(సి) బహువ్రీహి సమాసం (డి) రూపక సమాసం

ii) 'జయశ్రీ ' అనే పదం ఏ  సమాసానికి ఉదాహరణ?
(ఎ) ద్వంద్వ సమాసం  (బి) ద్విగు సమాసం (సి) బహువ్రీహి సమాసం (డి) రూపక సమాసం

iii) రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు –  ఏ సమాసానికి చెందినది?
(ఎ) ద్విగు సమాసం (బి) ద్వంద్వ సమాసం
(సి) బహు పద ద్వంద్వ సమాసం (డి) రూపక సమాసం

**<u>7. ఈ క్రింది వాటిని చదివి రెండు ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించండి</u>.** **<u>2X1=2M</u>**

i) "మా బావిలో పాతాళ లోకం కనిపిస్తుంది" దీనిలోని అలంకారాన్ని గుర్తించండి?
(ఎ) ఉపమాలంకారం (బి) అతిశయోక్తి అలంకారం
(సి) క్రమాలంకారం (డి) రూపకాలంకారం

ii) "రేవంత్ చొక్కా మల్లె పూవులా ఉంది"ఇది ఏ అలంకారమునకు చెందినది?
(ఎ) పూర్ణోపమాలంకారం (బి) లుప్తోపమాలంకారం
(సి) అర్థాంతరన్యాసాలంకారం (డి) క్రమాలంకారం

iii) " హనుమంతుడు సముద్రాన్ని లంఘించాడు. మహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా! "దీని లక్షణాన్ని గుర్తించండి?
(ఎ) సామాన్యాన్ని విశేషం చేత సమర్థించడం (బి) విశేషాన్ని సామాన్యం చేత సమర్థించడం సి) సామాన్యాన్ని సామాన్యం చేత సమర్థించడం (డి) విశేషాన్ని విశేషం చేత సమర్థించడం

**8. ఈ క్రింది జాతీయాలలో నాలుగింటికి సరైన అర్థాన్ని గుర్తించండి 4 X 1 = 4M**

i) తేనె పూసిన కత్తి
(ఎ) పరుషంగా మాట్లాడటం (బి) కోపంగా ఉండడం
(సి) శ్రమపడుట (డి) తియ్యగా మాట్లాడటం

ii) గొడ్డలి పెట్టు
(ఎ) చూడ్డానికి ఇష్టపడడం (బి) ప్రమాదంగా ఉండడం
(సి) హాయిగా ఉండడం (డి) మౌనంగా ఉండడం

iii) కాలికి బుద్ధి చెప్పు
(ఎ) శాంతంగా ఉండడం (బి) కోపావేశాలను కలిగి ఉండడం
(సి) పారిపోవుట (డి) ఏమీ పట్టనట్లు ఉండడం

iv) భగీరథ ప్రయత్నం
(ఎ) పేరు లేనివాడు (బి) శ్రమకు తగ్గ ఫలితం
(సి) భయ పడుట (డి) తిరుగు లేని ఆజ్ఞ .

v) వీనుల విందు
(ఎ) నేత్రానందం (బి) కోపావేశాలను కలిగి ఉండడం
(సి) చెవులకు ఆనందం కలిగించడం (డి) కనిపించకుండా పోవడం

**9.ఈ క్రింది సామెతలలో రెండింటికి సరైన అర్థం గుర్తించండి 2 X 1 = 2M**

i) గాడిద పుండుకు బూడిద మందు
(ఎ) సమస్యకు తగిన పరిష్కారం ఆలోచించకపోవడం
(బి) సమస్యకు తగిన పరిష్కారం ఆలోచించడం
(సి) బద్ధకంగా ఉండడం (డి) పైవన్నీ

ii) అరటి పండు ఒలిచి చేతిలో పెట్టినట్లు
(ఎ) విషయాన్ని విడమరిచి చెప్పడం (బి) విషయాన్ని విడమరిచి చెప్పక పోవడం (సి) మాట్లాడకుండా ఉండడం (డి) పైవన్నీ

iii) పెనం మీద నుండి పొయ్యి మీద పడటం

(ఎ) ఆపదలో అదృష్టం కలిసి రావడం (బి) ఆపదలో కష్టాలు వెంటాడడం (సి) అదృష్టవంతుడుకి దురదృష్టం ఎదురవ్వడం (డి) నేర్పరితనం

**10. ఈ క్రింది పదాలలో రెండింటికి సరియైన పర్యాయపదాలను ఎన్నుకొని గుర్తించండి . 2x1=2M**

i) గురువు=

ఎ) నాన్న, పిత బి) ఉపాధ్యాయుడు, ఆదేశము సి) ఉపాధ్యాయుడు, ఒజ్జ డి) పైవన్నీ

ii) కాపురుషుడు=

ఎ) చెడ్డవాడు, దుష్టుడు బి) సజ్జనుడు, మూర్ఖుడు సి) మంచివాడు, సజ్జనుడు డి) పైవన్నీ

iii) నింగి =

(ఎ) నది, వాహిని (బి) ఆకాశం, జలము (సి) ఆకాశం, గగనం డి) జలము, నారు

**విభాగం– డి ( SECTION - D)**

**11. ఈ క్రింది వానిలో ఒక దానికి సంక్షిప్తంగా సమాధానం వ్రాయండి. 1X2=2M**

i) ఉపన్యాసం ఎప్పుడు రసాభాసం అవుతుంది?

ii) గిరీశం ఎలాంటి వాడు?

**12. ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి సమాధానం రాయండి.**
**1X4=4M**

i) బతుకు గంప పాఠం ఆధారంగా ఎల్లమ్మ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి?
ii) మీ పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నీవు ఎలా తోడ్పడతావు?

**13. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.**
**2X3=6M**

i) తాంబోలం యిచ్చేశాను, యిహ తన్నుకు చావండి.
ii) అదే నా తొలి బహుమతి కావడం నాకో కొత్త అనుభవం.
iii) జానెడు తాడు, యాభై రూపాయల చీరతో నా పెళ్లి అయి పోయింది.
iv) చదువుతో పాటు తన కిష్టమైన బొమ్మలను గీయడంలో సాధించింది.

**14. ఈ క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థం రాయండి.**
**1 X 7= 7M**

i ) తెలివి యొకింత లేనియెడఁ దృప్తుఁడనై కరిభంగి సర్వమున్
దెలిసితి నంచు గర్వితమతిన్ విహరించితిఁ దొల్లియిప్పు డు
జ్జ్వలమతు లైన పండితుల సన్నిధి నించుక బోధశాలినై
తెలియనివాఁడనై మెలఁగితిం గతమయ్యె నితాంత గర్వమున్

ii) ఎఱుఁగ నగున్ స్వశక్తి నవనీశుఁడు నాలుగుపాళ్ల మూఁడు. పా
ళ్లెఱుఁగక మోచినట్టిపని కిష్టసుహృత్తతి దెల్పఁనొక్క పా
లెఱుఁగ నగు న్న యాధ్యమతి నిట్లు నిరాగ్రహుఁడైనఁ జేయు నె
త్తఱి విపదుగ్రదండ పరతంత్రుఁడు గాక చిరంబు రాజ్యమున్

**15. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి .**

**1X4=4M**

i) ప్రత్యక్ష దైవాలు పాఠం సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి?

ii) "ప్రకృతి సందేశం" పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి?

**16. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వాక్యాలు రాయండి.**

**2X3=6M**

i) సకల రాజ్యభోగాలను త్యజించి అసలు యుద్ధాన్నే గెలిచాడు బుద్ధుడు.

ii) గురు జనములకు బ్రీతి జేసేద ననఘా!

iii) సర్వులకు అనురాగ సార మందింపగా.

iv) శ్రమములోన బుట్టు సర్వంబు తానేను.

**17. ఈ క్రింది వానిలో రెండు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.**

**2X4=8M**

i) సీతా రాముల వివాహ వృత్తాంతాన్ని రాయండి?

ii) లంకా దహనం గురించి వర్ణించండి?

iii) రామ రావణ యుద్ధాన్ని గురించి వివరించండి?

iv) దండకారణ్యంలో రామునికి తారసపడిన మహర్షుల గురించి రాయండి?

** **దేశ భాష లందు తెలుగు లెస్స** **